


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 11 మే 2025

పేజీలు 8


భారత రక్షణ దళాలకు..

## అండగా ఉంటాం

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



సుబ్రమణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులతో యుద్ధం చేస్తున్న భారత రక్షణ దళాలకు భారతదేశ ప్రజలందరు అండగా ఉంటారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక ఏ క్యాంపు ఆదిత్య నగర్ నందు నూతనంగా ఆధునికరించిన సాయి సుబ్రమణ్యేశ్వర జ్ఞాన మందిరంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మనం ఏమి ఇచ్చినా సైనికుల రుణం తీర్చుకోలేమన్నారు. సైనికులు తమ కుటుంబాలను వదులుకొని దేశ ప్రజల రక్షణ కొరకు తమ ప్రాణాలను దారపోస్తున్నారని అన్నారు. అటువంటి సైనికులకు అండగా ఎల్లప్పుడు ఉంటామని వారికి విజయం చేకూరాలని ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించినట్లు టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి విజయ్ కుమార్, ఇల్లూరు లక్ష్మయ్య, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుపేటలో వెలసిన శ్రీఘన మద్దులేటి లక్ష్మీ నృసింహస్వామి ఆలయ 27వ వార్షికోత్సవం పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమద్దులేటి లక్ష్మీ నృసింహస్వామి కల్యాణోత్సవ అత్యంత వైభవంగా కొనసాగింది. ఆలయ నిర్వాహకులు మధుసూధన్ రాయల్ ఆధ్వర్యంలో ఉత్సవాలలో భాగంగా స్నపన తిరుమంజనం, పంచామృతాభిషేకాలు, కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లకు అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## మౌలిక సదుపాయాలు కల్పించండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో పేదలకు కేటాయించిన జగనన్నకాలనీలలో మౌళిక వసతులు కల్పించే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె డోన్ పట్టణ సమీపంలోని దొరపల్లె వద్ద పేదలకు కేటాయించిన జగనన్న కాలనీని పర్యవేక్షించారు. ఆమె వెంట డోన్ ఆర్‌డిఓ నరసింహులు, తహాశిల్దార్ నాగమణి, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి గణియా

## శ్రీశైలాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి తీర్థయాత్ర సంతృప్తినివ్వాలి

- భక్తుల రద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన
- ఉద్యోగులందరూ జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తించాలి
- విధి నిర్వహణలో పారదర్శకత ఉండాలి
- అభివృద్ధి పనులలో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు ఉండాలి
- శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తమ తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అన్నారు. పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా శనివారం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ..భక్తులకు వసతి కల్పన, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాద వితరణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆ విధంగా సిబ్బంది అందరు కూడా కృషి చేయాలన్నారు. విభాగాధికారులందరు కూడా ఎప్పటికప్పుడు వారి విభాగాల సిబ్బందికి



2లో

## అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



- ప్రజలు భయాందోళనలకు గురి కావొద్దు
- ఇంచార్జ్ కలెక్టర్ బి నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జ కలెక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హోంగార్డ్స్, పోలీస్, రెవెన్యూ, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, సివిల్ డిఫెన్స్ సిబ్బంది, హాస్పిటల్స్ తదితర విభాగాలు అన్నీ సమన్వయంతో 24/7 పని చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన వస్తువులు రేషన్, మందులు, నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే ప్రజలను తరలించడానికి, ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఉంచడానికి తగిన జిల్లా ఆకస్మిక

మిగతా 2లో

## ఘనంగా చెన్నకేశవుని కళ్యాణం

**చెన్నకేశవస్వామిని దర్శించుకున్న మంత్రి బి.సి దంపతులు**

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు పట్టణంలో వెలిసిన శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఇరువురు దేవేరులతో చెన్నకేశవుని కళ్యాణం అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కమనీయంగా అర్చకులు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, ఇందిరమ్మలకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మొదట దంపతులు చెన్నకేశవుని మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వాముల వారికి అమ్మవార్లకు పట్టువస్త్రాలను పూలమాలలను సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారికి ఆశీర్వచనములు స్వామి వారి మాలలను ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం దేవాదాయశాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ దేవాలయానికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చాలని ఇందుకు సంబంధించి తనకు నివేదికలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల టీడీపీ అద్యక్షులు ఉగ్రసేనా రెడ్డి,

మిగతా 2లో



స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి దంపతులు

సూర్య
www.suryaa.com



# శ్రీశైలాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి తీర్థయాత్ర సంతృప్తినివ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు.ఏ ఉద్యోగి కూడా తన విధినిర్వహణలో అలసత్వంతో ఉండకూడదన్నారు.ఉద్యోగులందరు కూడా జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు.రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా ఆయా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగంవారు శాస్త్రీయ అంశాల ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అన్ని అభివృద్ధి నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియలును వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఆయా పనులలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అన్ని ఉద్యానవనాలలో కూడా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.రుద్రాపార్కులోని ఏకశిలా రుద్రదేవుని విగ్రహం ఎదురుగా రాతినందిని నెలకొల్పేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గోశాలలో శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దీనివలన గోశాలలో పవిత్రత వాతావరణం నెలకొంటుందన్నారు.ముఖ్యంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులను వేయించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్.రమణమ్మ,అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు,సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు, ట్రోల్‌లను వ్యాపింప చేయకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దని పేర్కొన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అత్యవసర పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ప్రజలు ఎలా అనుసరించాలని ఎప్పటికప్పుడు వీడియోలు విడుదల చేస్తారని వాటిని చూసి అవగాహన పొంది అనుసరించాలన్నారు. ఎక్కడైనా పేలుడు పదార్థాలు కనుగొన్నట్లయితే వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాగే ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఇంచార్జ్ కలెక్టర్ ప్రజలకు సూచించారు.

# కంబగిరిస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి



**అవుకుమేజర్,న్యూస్ః**

పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డిలు కంబగిరిస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ జీర్ణోద్ధారణ అనంతరం మొదటిసారిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధి రెడ్డికి ఆలయ అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆలయ ఇంచార్జి ఈ.ఒ రామకృష్ణ వీరికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఈనెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 20న దేశ వ్యాప్తంగా సార్వత్రిసమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసీ, వైఎస్‌ఆర్‌టియు, ఎల్‌ఐసి ఆల్ బ్యాంకర్స్ యూనియన్ ఆల్ ఇండియా కిసాన్‌మోర్చా రైతు నాయకుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. దేశ సంపదలు కార్పొరేట్లకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం మనిషి చేస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా, 8గంటల పని కొరకు రైతులకు కనీసం మద్దతు ధర కొరకు వ్యవసాయ కార్మికులకు కనీసం 200రోజులు పనిదినాలు, రూ.600లు వేతనం కొరకు చేపట్టే సమ్మెను జయప్రదం చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్‌బాబు, లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నకేశవుని కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రమణ నాయక్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ అరున్ నాయక్, మద్దిలేటి గౌడ్, తిక్కన్న, దంతెల రమణ, పలువురు టీడీపీ కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నవ ధాన్యాలతో భూసారం పెంపు

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సాగులో వ్యవసాయ రైతులు 30 రకాల నవధా న్యాలను భూమిపై చల్లడం వల్ల భూసారం పెరుగు తుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ పత్తి నిరంజన్ పేర్కొన్నారు. శని వారం మండలం లోని శెట్టివీడు యూనిట్ పరధిలోని కదిరిపురం గ్రామంలో ప్రకతి వ్యవసాయంపై ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవలసిన యాక్షన్ ప్లాన్, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరి ంచారు. ప్రకృతి వ్యవసాయంలో వచ్చే ధాన్యం వల్ల మనుషులు ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతూ ముందుకు సాగాలని తెలిపారు.కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు బాబు,సురేష్,బాష, లక్ష్మినం సమ్మ,రవి, రైతులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# అసమానతలకు వ్యతిరేఖంగా ఉద్యమిద్దాం




సమావేశంలో మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎంతకాలం వివక్ష తలకు, అంటరానితనా న్ని భరింద్దాం ఇకనైనా ఎదిరించి అసమానతల కు వ్యతిరేఖంగా ఉద్య మిద్దామని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శి ఆనందబాబు పిలుపుని చ్చారు. శనివారం మం డల కేంద్రమైన గోనెగండ్ల లో కేవీపీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో టెక్నాలజి పెరుగుత అన్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో నేటికి అంటరానితనం, కులవివక్షత విలయ తాడవం చేస్తున్నాయని వారన్నారు. కర్నూలు జిల్లాలో కొన్ని మండలాలలో నేటికి కులవివక్షత కొనసాగుతుందన్నారు. పలు మండలాలలో జరిగిన సంఘటనలను వారు గుర్తు చేశారు. ఇప్పటికై ఆయా మండలాలలో ని అధికారులు జోక్యం చేసుకొని కులవివక్షతను పారద్రోలాలని కోరారు. లేని పక్షంలోఓ పోరాటం చేస్తామని వార హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కరుణాకర్, జయరాజు, విజయమ్మ, భాస్కర్, పెద్దబాబు, మారయ్య, యేసురాజు, తిమ్మన్న, ఆంతోని మదనగోపాల్, వీరేష్, హనుమంతు, నాగన్న, నాగరాజు, పాల్గొన్నారు.

# అనుమానం పెనుభూతమై భార్యను కడతేర్చిన భర్త

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని గౌరీపేట కాలనీలో అనుమానం పెనుభూతమై రసూల్ అనే వ్యక్తి తనభార్య జాకీయా బేగం నిత్యం సెల్ ఫోన్ లో మాట్లాడుతుందని చున్నీతో చంపిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు బేతంచర్ల పట్టణంలో గౌరుపేట కాలనీలో రసూల్ జాకియా బేగం దంపతులు నివసిస్తున్నారు. రసూల్ వృత్తిరీత్యా పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా భార్య ప్రవర్తనలు మార్పు వచ్చిందని సెల్ ఫోన్ లో ఎక్కువగా మాట్లాడుతుందని అనుమానించిశుక్రవారం రాత్రి ఇంట్లో ఘర్షణ పడగ చున్నీతో ఉరివేసి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్ బాబు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# ఎల్కేతాండ గ్రామంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గడివేముల మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని ఎల్ కే తాండ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసు కుంది. గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామా నికి చెందిన వెంకట్ నాయక్ (50) మేకలు మేపుకుంటూ జీవనం సాగిం చేవాడు. మేక పిల్లలకు మేత కోసం చెట్టు పైకి ఎక్కి మేత కోస్తుండగా పైన ఉన్న విద్యుత్ వైర్లను గమనించలేదు. విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ మేరకు భార్య పార్వతి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోర్టుకు చెప్పారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వెంకట్ నాయక్

# నేటి నుంచి శ్రీశ్రీ చిన్నకడుబూరు అంజినేయ స్వామి రథోత్సవాలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ చిన్నకడుబూరు అంజినేయ స్వామి రథోత్సవాలు ఈనెల 11.12. వతేది న(ఆదివారం. సోమవారం) రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి ని ఆలయ ధర్మకర్త నల్లారెడ్డి గ్రామ సర్పంచ్. గ్రామ పెద్దలు శని వారం విలేకరులకు తెలిపారు.అలాగే ఆదివారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వామి వారికి భక్తులు ఆకుపూజ. జలాభిషేకం. రుద్రాబిషేకం. తులసిఅర్చన. కుంకమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని వారు చెప్పారు.అలాగే రాత్రి 11 గంటల సమయంన భక్తులు పూలమాలలతో అలంకరించిన ఉత్సాయం పై స్వామి వారిని ఉంచి తర్వాత మేళతాళలతోను డప్పులు డ్రమ్స్ లతోను గ్రామ పురవీదుల గుండా ఊరేగింపుగా తీసుకెల్లి మళ్లీ యధాస్థానంలో ఉంచతారు. అధేవిధంగా సోమవారం రోజున కూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వామి వారికి ఆకుపూజ జలాభిషేకం కుంకమార్చన తులసిఅర్చన అమృతాభిషేకం. గంగపూజ గణపతి కుంబాబిషేకం వంటి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం అదే రోజున సాయంత్రం 7.30గంటల సమయంలో స్థానిక దేవాలయం వద్ద ఉన్న రథోత్సవాన్నిభక్తులు పూలమాలలతో అలంకరించిన రథం పై శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని ఉంచి ఆనంతరం భక్తులు రథాన్నికి నైవేద్యంను అర్పించి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం అశేష భక్త జనవాహినుల మధ్య అంగరంగ వైభవంగా రథాన్ని లాగి మళ్లీ యథాస్థానంలో ఉంచతారని వారు తెలిపారు. ఈ రథోత్సవం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు పెద్దకడుబూరు ఎస్ఐ. నిరంజన్ రెడ్డిని కోరినట్లు వారు తెలిపారు.





# అగ్నికి ఆహుతి అయిన విత్తనం పసుపు

– రూ.3 లక్షల మేర రైతులకు నష్టం



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని అల్లీనగరం వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో రైతుల విత్తనం పసుపు అగ్నికి ఆహుతి కాగా రూ.3 లక్షల మేర ఆస్థి నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. శనివారం బుక్కాపురం గ్రామానికి చెందిన రైతులు ఈశ్వరయ్య, సూరి, రవి, ప్రసాద్‌లు విత్తనం పసుపును కొనుగోలు చేసుకొని నిల్వ ఉంచుకునేందుకు అల్లీనగరం సమీపంలోని కరెంటు ఆఫీసు సమీపంలో కుప్పగా పోసుకొని గడ్డితో కప్పిపెట్టారు. ప్రమాదవ శాత్తు నిప్పు అంటుకోగా ఆ పసుపు కుప్పలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మంటలను గమణించిన స్థానికులు నంద్యాల ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటా హుటిన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే పంట పూర్తిగా కాలిపోయిందని, రూ.3 లక్షల విలువ చేసే విత్తనం పసుపు కాలిపోయిందని బాధిత రైతులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# మాల జాతి ముద్దు బిడ్డ పివి రావు : పబ్బతి

- పట్టణంలో 76వ జయంతి వేడుకలు - మాల మహానాడు నాయకులు



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాల మాలల జాతి ముద్దుబిడ్డ పోతుల విగ్నేశ్వర రావు అని నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక మాల మహానాడు కార్యాలయంలో పోతుల విగ్నేశ్వర రావు 76వ జయంతి వేడుకలు నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవగుప్తం గ్రామం, అమలాపురం మండలం తూర్పుగోదావరి జిల్లా లో జన్మించిన గొప్ప మేధావి అన్నారు. మాల జాతి కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం లెక్కచేయని మంచి మనసున్న మారాజు అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడం కోసం మాల మహానాడును ఏర్పాటు చేసి, ఒక ఉద్యమాన్ని తీసుకవచ్చి సుప్రీంకోర్టులో తన జాతికి జరిగిన అన్యాయాలపై కులాల వారీగానే కాకుండా ప్రాంతాల వారీగా మాకు అన్యాయం జరుగుతుందని తెలిపి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసిన బహు మేధావి అన్నారు . ఈ కార్యక్రమం లో మాల మహానాడు ఉపాధ్యక్షులు మధు, పుల్లయ్య,శీను, రాజు,పట్టణ అధ్యక్షులు నాగన్న, తాలూకా నాయకులు నాగేంద్ర, అయ్యన్న, పాలమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పాకిస్తాన్‌తో పోరాడుతూ వీరమరణం పొందిన అనంతపురం జిల్లాకు చెందిన వీర జవాన్ మురళీ నాయక్‌కు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపి మహిళా సమాఖ్యల ఆద్వర్యంలో శనివారం ఘన నివాళులర్పించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాం పర్యాటకులపై కాల్పులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలు తీయడం పిరికిపంద చర్య అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిందని ఉగ్రవాదులను అంతం చేయడానికి పాకిస్తాన్ భారత్‌కు సహకరించాల్సింది పోయి ఉగ్రవాదులకు మద్దతునిచ్చే విధంగా బార్డర్‌లో కాల్పులకు తెగబడితే పాకిస్తాన్‌తో వీరోచితంగా పోరాడి జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడన్నారు. జవాన్ మరణానికి కారణమైన పాకిస్తాన్‌కి తగిన గుణపాఠం చెబుతామని పాకిస్తాన్‌ను హెచ్చరించారు. వీర జవాన్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సమాఖ్య నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, నగర నాయకురాలు మునెమ్మ, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కుమారు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నాయకులు శ్రీకాంత్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



వీరజవాన్ మురళీ నాయక్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యేను విమర్శించే హక్కు టీడీపి నాయకులకు లేదు



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు భాస్కర్ నాయుడు,

ఆలూరు, మేజర్ న్యూస్ : ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని విమర్శించే హక్కు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కు లేదని వైసిపి నాయకులు మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయుడు అన్నారు.శనివారం వైసిపి కార్యాలయంలో వారు పాత్రికేయులు తో మాట్లాడుతూ ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లకున్నా జిల్లా మీటింగ్ లలో కలెక్టర్, డిఎల్ పిఓ ఇతర ఉన్నతాధికారులు ను కలిసి ఆలూరు అభివృద్ధి కి నిధుల తెచ్చారని కానీ వాటిని కూటమి నాయకులు చేసుకున్నా ఏ రోజు ఇబ్బంది పెట్టలేదన్నారు.టీడీపి నాయకులు ఏ అసెంబ్లీలో మాట్లాడితే నిధులు వచ్చాయని రెండు మార్లు ఓడిపోయిన వీరభద్ర గౌడ్ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లేదన్నారు.అలాగే తాగునీటి సమస్యలపై జిల్లా స్థాయి సమావేశాల్లో సంబంధిత అధికారులను ప్రశ్నించిన సంగతి టిడిపి నాయకులు మరిచారని అలాగే ఉపాధి ద్వారా చేపడుతున్న సిసి రోడ్లను కూడా ఎమ్మెల్యే చొరవతో జరుగుతున్న పనులని, ఎంపిపి నిధులతో మరెన్నో అభివృద్ధి పనులు ఆలూరు మండలంలో చేశారని అన్నారు.ఇప్పటికయినా ఎమ్మెల్యే చొరవ లేనిదే అభివృద్ధి జరగదని టీడీపీ నాయకులు గుర్తించాలని జడ్పిటిసి నుండి ఎమ్మెల్యేగా వచ్చారు కాబట్టే గ్రామ స్థాయిలో ఇబ్బందులు తెలుసు అని వ్యాపారం చేసి రాజకీయాల్లోకి రాలేదన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరికెర వీరేష్,మల్లికార్జున, నాగేంద్ర,తిక్కస్వామి,బాబు,వరుణ్ లు పాల్గొన్నారు.

# రద్దీకి తగిన బస్సులు లేక.. ప్రయాణికులు ఇక్కట్లు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రానికి ప్రయాణికుల రద్దీకి తగినట్లు ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎగువ దిగువ అహోబిలం ఆలయాలలో పామిలేటయ్య వారాలు, అహోబిలంలో ఉత్సవాల సందర్భంగా శనివారం భారీ సంఖ్యలో ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ కు వచ్చారు. ఆర్టీసీ అధికారులు కనీసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డి.ఎం వివరణ కోరగా 6 బస్సులు నడుపుతున్నట్లు సమాధానం ఇచ్చారు.దీనితో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలు ఆటోలలో ప్రయాణించాల్సి వస్తున్నది. ఒకవైపు ఆర్టీసీ అధికారులు సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అంటున్నప్పటికీ.. అది కేవలం కాగితాలకే పరిమితమైంది. తిరునాళ్లు బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక బస్సులు నడిపి అధిక చార్జీలను వసూలు చేస్తున్న అధికారులు ప్రత్యేక దినాలలో భక్తులను పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తున్నది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు అహోబిలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సృష్టికి మూలం అమ్మ : శెట్టి

– వడ్డెమాన్ లో మాతృ దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** అమ్మ ప్రేమ మంచు కంటే పవిత్రమైనదని, సృష్టికి మూలం అమ్మ అని అంగన్వాడీ కార్యకర్తలు శెట్టి లలిత మ్మ, వెంకట రమణమ్మ, ఇందిరమ్మలు అన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ఒకటవ సెంటర్ నందు ముందస్తు మాతృ దినోత్సవము సందర్భంగా తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చిన్నారులను తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనువు చాలించే వరకు పిల్లల ఎదుగుదల, బాబు కోరుకునేది అమ్మే నని తెలిపారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ప్రభుత్వం అందించే పౌష్టికి ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరు స్వధినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ ఆదేశాల మేరకు ముందస్తు మాతృ దినోత్సవ వేడుకలు జరిపినట్లు అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల తో పాటు బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.ల

సూర్య
www.suryaa.com



అక్రమ ఇసుక తరలింపు వార్తకు స్పందించిన

# రెవెన్యూ యంత్రాంగం..

సూర్య ఎఫెక్ట్


యథేచ్ఛగా అక్రమ ఇసుక తరలిస్తున్న వైనం..
రోజు పదుల సంఖ్యలో రవాణా...చోద్యం చూస్తున్న అధికారులు...
హాలహర్వి, మేజర్ న్యూస్ : హాలహర్వి మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరందుకుంది. మండలంలో జె.హొసల్లి,బల్లూరు,గూళ్యం గ్రామాల నుండి పగలు,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. వీరు రైతుల పొలాల్లో తరలిస్తూ రైతులను ఇబ్బందులు కు గురి చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు కు విన్నవించినా తహశీల్దార్ నజీర్ బేగం దృష్టికి తీసుకెళ్లగా రెండు,మూడు రోజులు వేదావతి నదిలో విఆర్ఏ ని కాపలాగా పెట్టగా తర్వాత యధావిధిగా రవాణా జరుపుతున్నారు. రోజుకు 40 నుండి 50 ట్రాక్టర్ లు రోజుకు నాలుగు నుండి ఐదు ట్రిప్పులు చింతకుంట,అర్దగేరి,రామదుర్గం గ్రామాల మీదుగా సోలార్ ఫ్యాన్ లకు,గాలి మరలకు తరలిస్తున్నారని రెవెన్యూ,పోలీసులు ట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజుకు

సూర్య పత్రికలో వచ్చిన యదేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపు న్యూస్,


| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | Chaithanya | Engineering Assistant | Gulyam | | to 6.00 PM | |
| 5 | Sheshappa | Village Revenue Assistant | Gulyam | 14.05.2025 | 6.00 AM to 2.00 PM | Raghavendra Rao, Village Revenue Officer |
| | M.Sheshappa | Village Revenue Assistant | Gulyam | | 2.00 PM to 6.00 PM | |
| 6 | Shanthi | Mahila Police | Gulyam | 15.05.2025 | 6.00 AM to 2.00 PM | Ramesh, Village Revenue Officer |
| | T.Malli | Village Revenue Assistant | Gulyam | | 2.00 PM to 6.00 PM | |
| 7 | Rajasekhar | Welfare Assistant | Gulyam | 16.05.2025 | 6.00 AM to 2.00 PM | K.C.Erappa, Village Revenue Officer |
| | Chaithanya | Engineering Assistant | Gulyam | | 2.00 PM to 6.00 PM | |

The Village Revenue Officer / Mahila Police / Welfare Assistant / Engineering Assistant / Village Revenue Assistants are directed to attend duties at Vedavathi River not transport of illegal sand of Balluru, J Hosalli and Gulyam Villages of Halaharvi Mandal without fail. Any slackness in this regard action will be initiated against them as per rules in force.

//t.c.b.o//

Sd/- S.Najamabanu
Tahsildar,
Deputy Tahsildar Halaharvi Mandal.

To
Copy submitted to the District Collector, Kurnool for favour of kind information.
Copy submitted to the Revenue Divisional Officer, Pattikonda for favour of kind information.
Copy submitted to The Mandal Parishad Development Officer, Halahrvi Mandal for favour of kind information.
Copy submitted to the Station House Officer, Halaharvi Mandal for favour of kind information.

Scanned with OKEN Scanner

రెవెన్యూ అధికారులు జారీ చేసిన పత్రం

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలో జె.హొసల్లి, బల్లూరు,గూళ్యం గ్రామాలలో రోజు పదుల సంఖ్యల ట్రాక్టర్ లలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారన్న వార్తను సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురించగా డివిజనల్ అధికారి వార్తకు స్పందించి ఈ నెల 16 వతేది వరకు ఆయా రీచ్ లలో కాపలాగా విఆర్ ఏ,ఇతర సిబ్బందిని కాపలాగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ తెలిపారు. శుక్రవారం జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు నేటి దినపత్రికలో ప్రచురితమైన యథేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపు వార్తకు రెవెన్యూ యంత్రాంగం ఆయా గ్రామాలలో జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపు నిజమని గుర్తించి ఈ నెల 16 వరకు రెవెన్యూ అసిస్టెంట్,మహిళా పోలీస్,వెల్ ఫేర్ అసిస్టెంట్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను కాపలాగా ఉంచగా వారిపై సూపర్ వైజర్ లుగా ఆయా గ్రామ విఆర్వో లను నియమించారు. మండలంలో గత కొన్ని నెలలుగా రెవెన్యూ,పోలీసు శాఖల కళ్ళు గప్పి అర్ధరాత్రి,లేక సెలవుల సమయంలో ట్రాక్టర్ లలో అక్రమ ఇసుక తరలించడమే గాక రైతులు సాగు చేస్తున్న భూములలో అడ్డదిడ్డంగా తరలించడం వల్ల రైతులు తమ భూములు గట్టిపడి సాగుకు పనికిరాకుండా పోతున్నాయని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసునట్లు తెలిపారు. దీంతో సూర్య పత్రిక,ఇతర పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా అక్రమ ఇసుక తరలింపుకు అడ్డుకట్ట వేసేందుకు తహశీల్దార్ నజ్మాభాను ఆదేశాల ప్రకారం ఆయా ఇసుక రీచ్ లలో సిబ్బందిని పహారా ఉంచుతున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ తెలిపారు. దీంతో మండలంలో రైతులు సూర్య దినపత్రిక యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు.


విఆర్ఏలను కాపలాగా ఉంచిన రెవెన్యూ అధికారులు

## క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిన పోలీసు సిబ్బంది...



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆర్ఆర్ అకాడమీ క్రీడాకారులకు శనివారం ఆళ్లగడ్డ టౌన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కోకిల కోటేశ్వరరావు, గురుప్రసాద్ లు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆళ్లగడ్డకు చెందిన సీనియర్ క్రీడాకారుడు సోముల రమణారెడ్డి వద్ద గతంలో శిక్షణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు క్రీడాకారులకు తమవంతుగా కోడిగుడ్డ అరటిపండు బ్రెడ్ బటర్ లను తమవంతుగా అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రీడలను అభివృద్ధి చేసిన ఘనత రమణారెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అకాడమీ కోచ్ సుబ్బరాయుడు క్రీడాకారుల కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శేషు పనీంద్ర, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళీ నాయక్‌కు కాంగ్రెస్ నివాళి




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వీరజవాన్ మురళీ నాయక్‌కు కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఘన నివాళులర్పిస్తుందని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా, మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబులు తెలిపారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవాన్ మరణ వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు జవాన్ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళా నాయకురాలు వెంకట సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి కళ్యాణోత్సవం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ ఆది చింతల మునిస్వామి, నల్లారెడ్డి మద్దిలేటి స్వామి ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మీ సమేత మద్దిలేటి నరసింహ స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సహకారంతో నరసింహ జయంతి సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిషేకం, గణపతి హోమం, సుదర్శన హోమం చేశారు. అనంతరం అర్చకులు శ్రీదేవి, భూదేవి సహిత మద్దిలేటి స్వామి దివ్య కళ్యాణోత్సవం జరిపించారు. కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ సమేత మద్దిలేటి నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు



నిర్వహించారు. తదనంతరం వివిధ ఆలయాల భజన బృందాలతో భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విద్యాసాగర్, టిడిపి నాయకులు పి విశ్వేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు, మండలంలోని ఆయా గ్రామాల భక్తులతో పాటు కర్నూలు నుంచి భక్తులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

### – కనీస వేతనం అమలు చేయాలి

**నంద్యాల నూనెపల్లి, మేజర్‌న్యూస్ :** ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు యేసురత్నం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారిలు అన్నారు. శనివారం నంద్యాల జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) విస్తృత స్థాయి సమావేశం ఆశబూ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు యేసురత్నం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారిలు హాజరై మాట్లాడారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ఆశా వర్కర్లతో పాటు స్కీం వర్కర్లను అందరినీ కార్మికులుగా గుర్తించి కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చెన్నమ్మ, నాగేంద్రమ్మ, మాధవి, కృపావతి, షమీం, సుభద్రమ్మ, రాజేశ్వరి, నాగలక్ష్మి, మరియమ్మ, విజయకుమారి, వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి, రజిత, నాగలక్ష్మి, పుష్పలత, సువర్ణమ్మ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యేసురత్నం

## భారత సైన్యానికి విజయం చేకూరాలని పూజలు


శ్రీఆంజనేయస్వామి రామస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానంఠ వెలసిన శ్రీఆంజనేయస్వామికి బీజేపీ నాయకులు సుధాకర్, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, న్యాయవాది నరసింగరావు, పీవీ సుబ్బారెడ్డి, వైవి రమణ, కిరణ్ తదితరులు భారతసైన్యానికి విజయం చేకూరాలని మోదీ తీసుకునే ప్రతి నిర్ణయం విజయవంతం చేయాలని కోరుతూ పూజలు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఇంటి ఆదినారాయణ, నరసింగరావు, సుధాకర్‌లు మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అమానుషమని హేయమైన,పిరికిపంద చర్య అని ఈ చర్యకు ప్రతిచర్యగా భారత ప్రధానమంత్రి నాయకత్వంలో సింధూర్ పేరుతో 9 ఉగ్రస్థావరాలను ఏరిపారేయడం జరిగిందన్నారు. మోదీ ఈ దేశాన్ని ఎంతో సుభిక్షంగా, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పరిస్థితిని ఊసి మింగుడు పడలేక దాయాది దేశమైన పాకిస్తాన్ దుశ్చర్యలకు పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్నటు విషయం అందరిచే తెలిసిందే. ఉగ్రవాదులను ప్రేరేపిస్తూ అమాయక ప్రజలను ఉగ్రవాదులు చంపడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను, ఉగ్రవాదులను ఏరిపారేయడం జరిగిందని తరువాత జరిగే పరిణామాలలో సైన్యం విజయం సాధించాలని కోరుతూ స్వామివారికి కుంకుమార్చనలు చేయడం జరిగిందన్నారు.

## పిల్లలకు క్రమం తప్పక టీకాలు ఇవ్వాలి

### – జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ ప్రసాద్ బాబు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** 0–5సం॥లలోపు పిల్లలకు ఇవ్వవలసిన టీకాలను క్రమం తప్పక ఇవ్వాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ ప్రసాద్ బాబు తెలిపారు. శనివారం యుపిహెచ్‌సి వీకర్ సెక్షన్ కాలనీలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ ప్రసాద్ బాబు తనిఖీ చేశారు.


టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల వివరాలు యు-విన్ పోర్టల్, ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో మాతా, శిశు సేవలు బలోపేతం చేయుటలో భాగంగా కిల్కారీ మెసేజ్ విధానం ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ విధానంలో గర్భిణీ స్త్రీలకు 4వ మాసం నుండి కాన్పు తర్వాత ఒక ఏడాది వరకు వారానికి ఒకసారి చొప్పున మొత్తం 72వాయిస్ మెసేజ్ (1.30ని॥లు) 01244451660కు కాల్స్ వస్తాయని తెలిపారు. ఈ వాయిస్ మెసేజ్‌ల ద్వారా ముఖ్యంగా 4అంశాల సేవల గురించి సలహాలు, సూచనలు ప్రీరికార్డెడ్ వాయిస్ మెసేజ్ రూపంలో వచ్చునని తెలిపారు. ఈ విధానం ద్వారా మాతా, శిశు సేవలను సమయానుసారంగా ఉపయోగించుకొనడానికి దోహదపడునని తద్వారా మాతా, శిశు మరణాలు తగ్గునని తెలియజేశారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, కిల్కారీ మెసేజ్ విధానంపై ప్రతి గర్భిణీ స్త్రీకి, తల్లులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

# గోస్పాడులో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు



–శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామంలో నూతన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గోస్పాడు ప్రజలు ఆ దేవుడు చల్లగా చూడాలని నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపే విధంగా శ్రీఆంజనేయస్వామి వారి ఆశీస్సులు నంద్యాల నియోజకవర్గంపై ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వరరెడ్డి, వీరసింహారెడ్డి, వీరారెడ్డి, తేళ్ళపురి సర్పంచ్ సుధామణి, కాంట్రాక్టర్ రవి, మద్దిలేటి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి , మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం

**- నాటు సారా మత్తు పదార్థాల పై అవగాహన**

**- ఎక్సైజ్ ఎస్సైలు జప్రూళ్ళ, భాష్యం శ్రీనివాసులు**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్** : పట్టణంలో యువత మేలుకో భవితను మలుచుకోవాలని డ్రగ్స్ ను వ ద ం ల ం కో వా ల ని నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సైలు జప్రూళ్ళ, భాష్యం శ్రీనివాసులు అన్నారు. శనివారం నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.రామాంజనేయులు సూచనలతో ఎక్సైజ్ ఎస్సైలు జప్రూళ్ళ, భాష్యం శ్రీనివాసులు వారి సిబ్బంది తోపాటు నందికొట్కూరు పట్టణంలో మద్దిగట్లలోని ఎరుకలపేటలో కేర్ ప్రోగ్రాంలో భాగంగా మద్యం, నాటు సారాయి, గంజాయి ఇతర మత్తు పదార్థములు వాడడం వల్ల కలుగు నష్టముల గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగంజాయి , మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం కోసం ఈగల్ కార్యక్రమం మరియు నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ ,పద్మనాభం కానిస్టేబుల్ రమీజామీ ,శివన్న తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రామచంద్ర నగర్‌లో నివాసముంటున్న వంశీకృష్ణ గౌడ్(30)అనే యువకుడు గత కొంతకాలంగా మనస్థాపానికి గురై శనివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల మేరకు ఇలా వున్నాయి. 4నెలల క్రితం తన అన్న రాకేష్ గౌడ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవాడు పెళ్లైన 20 రోజులకే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి అన్న మృతిని జీర్ణించుకోలేక కొన్ని రోజులుగా మనస్థాపానికి గురై అదోమాదిరిగా ఎవ్వరితో మాట్లాడకుండ ఉండేవాడు. ఈ నెల 7న రాకేష్ గౌడ్ తండ్రి శ్రీనివాసులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా పనిచేస్తూ కుటుంబ సమేతంగా వంశీకృష్ణ గౌడ్‌ను ఇంటి వద్ద పెట్టి బంధువుల పెళ్లికి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి వంశీకృష్ణగౌడ్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల నుండి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి శ్రీనివాసగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

# ధర్మవరం మన్నె సుబ్బారెడ్డికి గన్‌మెన్‌లు ఏర్పాటు



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డికి వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా శనివారం నుంచి భద్రతా సిబ్బంది విధులు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**: ఎమ్మెల్యే గౌరుచరిత**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బర్ 19వ వార్డు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని మున్సిపల్ పార్కుని ఎమ్మెల్యే సందర్శించారు. పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే పార్కు అభివృద్ధి కోసం తోడ్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, శ్రీకాంత్, జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సోమిశెట్టి



పూజల్లో పాల్గొన్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరులోని గోవర్ధన నగర్‌లో వెలసిన శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త చిలుకూరి వీర ప్రతాప్ ఆహ్వానం మేరకు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వీరికి ఆలయం తరుపున మేళతాళాలతో, పూర్ణ కుంభంతో బ్రాహ్మణులు, ఆలయ కమిటీ వారు ఆహ్వానం పలికారు. తదనంతరం ఆలయాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం జరిగే కార్యక్రమంలో భాగంగా శ్రీ రామాయణం ప్రవచ ప్రవచన వక్త డాక్టర్ గుంటూరు సుబ్బరామయ్య, సోమిశెట్టి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.

# నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నాటుసారా ప్యాకెట్లతో ఎక్సైజ్ సిబ్బంది

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** శనివారంనాడు నంద్యాల డిపిఈఒ రవికుమార్ ఆదేశాల మేరకు ఎ.ఈ.ఎస్ రాముడు ఆధ్వర్యంలో బనగానపల్లె మరియు నంద్యాల స్కాడ్‌తో కలిసి కొలిమిగుండ్ల మండలంలోని రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద కల్వటాల నివాసి తలారి సూర్యనారాయణ నుండి 500 నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రామాపురం గ్రామానికి చెందిన దస్తగిరమ్మ వద్ద నుండి మరో 500 నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసులు నమోదు చేశారు. 100లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని బనగానపల్లె సెబ్ సి.ఐ వర్ధనాదేవి తెలిపారు.

# జె.సి ప్రభాకర్ రెడ్డిని కలిసిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్:** తాడిపత్రి సీనియర్ టీడీపీనేత మున్సిపల్ చైర్మెన్ జె.సి ప్రభాకర్ రెడ్డి స్వగృహానికి రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, జె.సి ప్రభాకర్ రెడ్డి మరియు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అస్మిత్ రెడ్డీలను మర్యాదపూర్వకంగా భేటిఅయ్యారు. తాడిపత్రినియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.

# పోలీసుల అదుపులో ముగ్గురు పేకాట రాయుళ్లు

**15 వేల రూపాయలు స్వాధీనం**

కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ : నగరంలోని ఒక్కెర వాగు వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల్ని నాలుగో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం సాయంత్రం 7:30 ప్రాంతంలో ఒక్కెర వాగు పక్కన పేకాట ఆడుతున్న సమాచారంతో నాలుగో పట్టణ ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న సురేసు, అశోక్, శివ అనే ముగ్గురు వ్యక్తులు పట్టుబడగ మరో ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. ముగ్గురిని స్టేషన్ తీసుకొని వచ్చి వారి వద్దనున్న రూ 15 వేల రూపాయలు నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పారిపోయిన వారి కోసం వెతుకుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఫరూక్




వినతులు స్వీకరిస్తున్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా అధికారులను ఆదేశించారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి కళ్యాణం


స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి 9గంటలకు గణపతి పూజ స్వస్తివాచనము అంకురారోహణము, మత్సంగ్రహణము, ధ్వజారోహణం పట్టాభివాసం బేరి మృదంగ నాదం మీన లగ్నంలో శనివారం తెల్లవారుజామున 5.20గంటలకు ఆలయ పురోహితులు విష్ణు శర్మ, అర్చకులు నారాయణ రావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సేవా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు.


: విజేతలకు బహుమతిని అందచేస్తున్న దృశ్యం

## మూల పెద్దమ్మ భజన బృందం మొదటి విజేత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఓర్వకల్లులో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన భజన పోటీల్లో ఉయ్యాలవాడకు చెందిన శ్రీ మూల పెద్దమ్మ భజన బృందం మొదటి విజేతగా నిలిచి రూ.20వేలను గెలుచుకున్నారు. న్యాయ నిర్ణేతల నిర్ణయం ప్రకారం గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు దాతల సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జైన్ పరిశ్రమను ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలి

**– తంగడంచె, ఫారం భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టండి – సీపీఐ**


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు రమేష్‌బాబు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** దేశంలోనే అత్యంత నల్లరేగడి గల భూములు అన్ని రాష్ట్రాలకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసే తంగడంచె, ఫారం భూములు పాలకుల నిర్లక్ష్యం వల్ల అటవిని తలపిస్తున్నాయని, పాలకులు తంగడంచె, ఫారం భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నందికోట్కూరు నియోజకవర్గం రత్నాల కోటగా మారాలంటే తంగడంచె, ఫారం భూములు అభివృద్ధి చెందాలని, ఆ వైపుగా పాలకులు దృష్టి సారించాలని వారు అన్నారు. గతంలో ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా సీడ్ పార్క్‌ను ప్రారంభించారే తప్ప అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ సందర్శించి జైన్ పరిశ్రమను ప్రారంభించి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు జైన్ పరిశ్రమను ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపాధికి కృషి చేయాలని ఆయన అన్నారు. తంగడంచె, ఫారం భూములు 1600 ఎకరాలను అభివృద్ధి చేయకపోతే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతామని, అభివృద్ధి చేయడం చేతకాకపోతే పేదలకు పంచాలని ఆయన కోరారు. ఇక్కడికి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఇక్కడికి రాకపోవడానికి కారణమేమిటని తెలపాలని ఆయన అన్నారు. జైన్ పరిశ్రమ ప్రారంభం కాకపోవడానికి గత ప్రభుత్వ పాలకులే నిదర్శనమని, కనీసం పరిశ్రమకు నీరు అందించలేని పరిస్థితుల వల్లే యువత మోసపోయారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వమైనా జైన్ పరిశ్రమ ప్రారంభానికి కృషి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, మంత్రి నారా లోకేష్ యువగళంలో వచ్చిన హామీని నెరవేర్చి ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం జైన్ పరిశ్రమను స్థాపించకుండా అభివృద్ధి చేయలేకపోతే సీపీఐ ప్రత్యక్ష పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు నరసింహ, శ్రీను, మగ్బుల్‌బాష, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐరా లక్ష్యం

**ఐరా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపిక..!!**

**-ప్రతి జర్నలిస్టు స్వేచ్ఛగా వార్తలు రాయడం హక్కు.**

**ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి యలనాటి జాషువా..**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే ప్రతి జర్నలిస్టు సభ్యుల సమస్యలను పరిష్కరించడమే ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) లక్ష్యమని నూతనంగా ఎంపికైన ఐరా రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ నారాయణ(జేపీ) అన్నారు.గురువారం నంద్యాల ఐరా కార్యాలయంలో ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి జహంగీర్ ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు..ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ మొదటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి ప్రతినిధులుగా ఎన్నికైన పి.జయప్రకాష్ నారాయణ,యం.శరత్ బాబు,విజయ్ బాబులతో సమావేశమై కమిటీ కార్యచరణ విషయంపై మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ తమకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించడంతో జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు మరియు జాతీయ కమిటీ సభ్యులకు మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల సంక్షేమానికి నిష్పక్షపాతంగా కృషి చేస్తామని జర్నలిస్టుల న్యాయమైన కోరికలను హక్కులను సాధించేవరకు పోరాడుతామని రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు దశగా పోరాటం చేస్తామని, వర్కింగ్ జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అలాగే పాత్రికేయ పిల్లలకు ఉచిత విద్య,వైద్యం, ఉచిత ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామని, 50 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించే విధంగా పోరాడుతామని, ప్రతి జిల్లాలో మండలాల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు దశగా తమ వంతు కృషి చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐరా అధ్యక్షులు పి.జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేస్తూ ప్రతి జిల్లాలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కమిటీలు వేసి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు.నంద్యాల జిల్లాకు అధ్యక్షులుగా సిఎం శ్రీనివాసులు (లెజెండ్ శ్రీను),మరియు ప్రధాన కార్యదర్శిగా పి.వి.రంగా రావును ఎన్నుకున్నందుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీకి మరియు జాతీయ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో తెలంగాణా ఐటీ మంత్రి


ధ్వజ స్థంబం వద్ద నమస్కరిస్తున్న తెలంగాణా మంత్రి శ్రీధర్‌బాబు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోవిందపల్లె గ్రామంలో పునః నిర్మించిన ఉమా మహేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్థంబ, విగ్రహ ప్రతిష్ట వేడుకలు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ఐటీ శాఖ మంత్రి బి.శ్రీధర్‌బాబు గ్రామ సర్పంచ్ ఉమాదేవి, చంద్రశేఖర్‌రెడ్డిల ఆహ్వానం మేరకు గ్రామానికి శనివారం వచ్చి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించారని నిర్వాహకులను అభినందించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌బాబు, తేదేపా మండల కన్వీనర్ బొరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బొరెడ్డి నర్సిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం దస్తగిరిరెడ్డిలు పాల్గొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఉయ్యాలవాడ ఎస్ఐ బీటీ వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహానందీశ్వరుడి సన్నిధిలో రైల్వే డీఆర్ఎం పూజలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో రైల్వే శాఖ గుంతకల్లు డివిజన్ డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్త కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శనివారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఏఈవో ఎర్రమల మధు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు నాగేశ్వర శర్మ ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా, అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. వీరి వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ తెలుగు నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాం : సీఐ సురేష్ కుమార్ రెడ్డి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఆత్మకూర్ డివిజన్ లోని సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచామని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని పాములపాడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సై సురేష్ బాబు ను ఆదేశించారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కోరుకునేది లేదని హెచ్చరించారు రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు గ్రామాలలో అనుమానస్పద స్థితిలో కొత్తవారు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# కాల్పుల్లో జవాన్ దుర్మరణం చెందడం దేశానికి తీరనిలోటు

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య**




కొవ్వుత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్:** దేశ రక్షణ కోసం జవాన్ దుర్మరణం చెందడం దేశానికి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనం నుండి సీపీఐ ఆధ్వర్యంలో వీరజవాన్ మురళీ నాయక్ చిత్రపటాన్ని పట్టణ పురవీధుల గుండా కొవ్వుత్తులు వెలిగిస్తూ ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం అనంతపురం జిల్లాకు చెందిన మురళీ నాయక్ పాక్ కాల్పుల్లో దుర్మరణం చెందడం దేశానికి తీరనిలోటన్నారు. పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని రూపుమాపాలన్నారు. దేశంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వంటి శక్తులు మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి హిందూ రాజ్యాంగా మార్చేందుకు కుట్రలు పడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లాసమితి సభ్యులు సురేంద్ర కుమార్, కృష్ణయ్య, ప్రజాసంఘాల నాయకులు నెట్టికంఠయ్య, రంగన్న, గుండు బాష, కాశీ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధంలో వీరమరణం చెందిన జవాన్ దేశానికి గర్వకారణం

**– జవాన్ చేసిన త్యాగం మరువలేనిది**

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ సరిహద్దుల్లో యుద్ధం చేసి వీరమరణం చెందిన జవాన్ మురళీ నాయక్ దేశానికి గర్వకారణమని టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, రామా నాయుడు, తిరుపాలు, సోమ్లా నాయక్, బత్తిన లోకనాథ్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు నాలుగు స్తంభాల వద్ద తెలుగు తేజం జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాకిస్తాన్ శత్రు మూకలతో పోరాడి వీరమరణం పొందిన జవాన్ దేశానికి గర్వకారణమన్నారు. మురళీ నాయక్ చేసిన త్యాగం ఈ దేశం ఎప్పటికీ మరిచిపోదన్నారు. పాకిస్తాన్ సరిహద్దుల్లో దేశం కోసం వీరోచితంగా పోరాడుతూ, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలను వదిలేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. జవాన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జయన్న, టీడీపీ నాయకులు వెంకటపతి, కడవల సుధాకర్, బిటి గోవిందు, చక్రాల ముని నాయుడు, మీరా హుసేన్, శీను, పాల్గొన్నారు.



జవాన్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

# గోవిందపల్లె అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**ఉయ్యాలవాడ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. శనివారం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లెలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆలయ పున: ప్రతిష్టలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తో విశేష పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం గ్రామస్థులు, టీడీపీ నాయకులతో ఎంపీ శబరి సమావేశమై గోవిందపల్లె గ్రామాభివృద్ధికి సహకరిస్థానని హామీ ఇచ్చారు.

## వీర జవాన్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు

# ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం

**టిడిపి మండల కన్వీనర్ టి.బలరాంగౌడ్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** జమ్ముకాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్దంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీర జవాన్ ప్రదర్శించిన ధైర్యసాహసం ప్రతి భారతీయుడికి ఎంతో స్ఫూర్తిదాయకమనీ టిడిపి మండల కన్వీనర్ టి.బలరాంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి శివశంకర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం వీరజవాన్ మురళీనాయక్ వీరమరణానికి సంకేతంగా జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరజవాన్ మురళీనాయక్ పేరు భారతీయ చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జవాన్ మురళీనాయక్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లేక్కచేయకుండా దేశాన్ని కాపాడుతున్న సైనికులకు, వారి త్యాగానికి పాదాభివందనాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రామకృష్ణఆచారి, మాజీ సర్పంచ్ రామస్వామి, తెలుగు యువత సుధాకర్‌గౌడ్, భాష్యం రవితేజగౌడ్, మంగంపల్లి శీను, రామళ్ళకోట నడిపి, రఘురాంరెడ్డి, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.!

**–మండల ఇంచార్జి తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు.**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం మండల ఇంచార్జి తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు ప్రకటన ద్వారా సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తులశాఖ సూచన మేరకు జిల్లా అధికార యంత్రంగాం ప్రజలను అప్రమతం చేసింది. రాష్ట్రంలో బలమైన గాలులు విస్తూ భారీ మెరుపులు, పిడుగుపాటుతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాకు వర్ష సూచన నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల ఇంచార్జి తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు మండల ప్రజలనుద్దేశించి నేడు భారీ వర్షాలు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని ఈసందర్భంలో ప్రజలు చెట్లకింద,భారీ హోర్డింగ్,శిథిలవ్యస్థ భవనాలు,గోడల దగ్గర నిలువరాదని,రైతులు వర్ష సమయంలో పొలాల దగ్గరకు వెళ్లోద్దని సూచించారు.పురాతన నీవాసలలో గోడలకు విద్యుత్ వచ్చేఅవకాశం ఉంటుందని అందుకు తడిసిన గోడలకు దూరంగా ఉండాలని మండల ఇంచార్జి తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు సూచించారు.

# మానవుని దాహార్తి తీర్చడం గొప్పవరం



**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో జీవించే ప్రజలు, వేసవి కాలంలో మానవునికి దాహార్తి తీర్చడం గొప్పవరంలా భావిస్తున్నామని కన్యకాపరమేశ్వరి దేవి అనుగ్రహంతో తాగునీటి సరఫరా చేయడం సాధ్యమవుతుందని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పాలూరి శేఖరయ్య శెట్టి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈరోజు మజ్జిగ పంపిణీ చేసిన దాత పాలూరి వీరశేఖర్, పాలూరి సుజాత వారి జన్మదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మజ్జిగ సేవించడం వలన వేసవికాలంలో ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ చలివేంద్రం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సులో ప్రవేశాలకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. లలిత తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కళాశాలను ప్రత్యక్షంగా సందర్శించి అప్లికేషన్ ఫారమ్‌తోపాటు జిరాక్సు ధృవపత్రాలు జతపరచాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కళాశాల నందు బి.ఎ (హిస్టరీ), బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బి.ఎస్.సి (మ్యాథ్స్, జివాలజి, కెమిస్ట్రీ) కోర్సులు ఉన్నాయని కళాశాల నందు కార్పోరేట్‌స్థాయిలో వసతులు , విద్య అందించడం జరుగుతుందని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.



పాత్రికేయులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ లలిత

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి బి.సి దంపతులు



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తాడిపత్రిలో సీనియర్ టీడీపీనేత కొన్నేపల్లె నాగిరెడ్డి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికి వారికి అతిధి సత్కారాన్ని అందించారు.

# కన్నుల పండుగగా చెన్నకేశవుని కళ్యాణం

## పట్టు వస్త్రాల సమర్పించిన జక్కుల ఫ్యామిలీ



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరులో వెలిసినశ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం స్వా మి వారి కల్యాణం కనులపండువగా జరిగింది. వేద పండితుల సుబ్రహ్మణ్యం శర్మ, వెంకటరామయ్య శర్మ శ్రీచెన్నకేశవ స్వామి మూలవిరాట్‌కు విశేష పూజలు అలంకరణలు చేశారు. కాతారమేష్ రెడ్డి కుటుంబంఅనంతరం ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మధ్య రంగ మండపంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టాలు పూర్తి చేశారు. ఈ కళ్యాణానికి గ్రామ పెద్ద కాతా రామచంద్రారెడ్డి మరియు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ శెట్టి , ఆలయ ఈవో ఏడి వెంకటరమణ కళ్యాణానికి పూర్తి ఏర్పాట్లు చేశారు. అనంతరం కళ్యాణం శాస్త్రోంగా వేద పండితుల మధ్య వేద మంత్రో చరణలో నిర్వహించారు అనంతరం ఇళ్ల తరబడి ఆనవాయితీగా జక్కుల అంజిబాబు వారి కుటుంబ సమేతంగా వచ్చి ప్రసాద వితరణ చేశారు ప్రతి ఏటా అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేస్తారు. ఉదయం శేష వాహనంపై చెన్నకేశవుడు సతి సమేతంగా పురవీధుల గుండా ఊరేగింపు చేశారు సాయంత్రం హనుమంతు మహోత్సవం కార్యక్రమం జరుపుదామని ఆలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ శెట్టి తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి కాతా రామచంద్ర రెడ్డి తువ్వా రామ నాగేశ్వర్రెడ్డి యరభం ప్రమోద్ రెడ్డి యరభం నారాయణరెడ్డి, కాతా హరి సర్వోత్తమ్ రెడ్డి,బన్నూరు నాగిరెడ్డి ,జక్కుల రమణయ్య, గట్టురవి, జి శ్రీనివాసులు,డీలర్ లక్ష్మీనారాయణ తదితర భక్తులు పాల్గొన్నారు

# జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలి

## – వీరమరణం పొందిన మురళీ నాయక్‌కు తెదేపా నివాళి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జమ్ము కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా కల్లితాండ గ్రామానికి చెందిన జవాన్ మురళీ నాయక్ సరిహద్దులో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందడంతో శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్‌లు నాయకులు, కార్యకర్తలతో కలిసి వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న పాకిస్తాన్‌ను అణచివేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి యావత్ భారతావణి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే సిఎం చంద్ర బాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలిపారని ఉగ్రవాదంపై ఎటువంటి చర్యలు చేపట్టినా ప్రతి పౌరుడు మద్దతు తెలపాలని కోరారు. జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు.

**డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్‌ని సత్కరించిన నేతలు :** తెదేపా రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావుని కర్నూలు జిల్లా కోఆపరేటివ్ మార్కెట్ సొసైటీ చైర్మన్‌గా నియమించి తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అని మరోసారి రుజువు చేసిందని జిల్లా తెదేపా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో అధ్యక్షులు తిక్కారెడ్డి, కుడా



జవాన్‌కు నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి వై నాగేశ్వరరావు యాదవ్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లోపోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, పుల్లయ్య, లక్ష్మినారాయణ, చంద్రకాంత్, ఎల్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా

# ఎగువ అహోబిలంలో రథోత్సవం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైశాఖ నర్సింహ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ జ్వాల నరసింహ స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితులు శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామ స్మరణలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నరసింహ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని: ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి శనివారం అహోబిలం క్షేత్రాన్ని సందర్శించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహ జయంతి వేడుకలలో పాల్గొని ఎగువ అహోబిలంలో జరుగుతున్న శ్రీ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితులు ఆయనకు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



మంత్రి ఫరూక్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్‌ను శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ( రాజ్ టాకీస్) నందు మంత్రిని బుడ్డా కలిశారు. అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యల గురించి, నియోజకవర్గ అభివృద్ధి గురించి వారు ఇరువురు చర్చించుకోవడం జరిగింది. వీరి వెంట రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, న్యాయవాది తులసిరెడ్డి, రామలింగారెడ్డిలు ఉన్నారు.

# కేంద్ర ఫుడ్‌కార్పోరేషన్ డైరెక్టర్‌గా నరహరి విశ్వనాథ్‌రెడ్డి



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి నంద్యాలకు వరించింది. కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నరహరి విశ్వనాథ్‌రెడ్డిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సిఫారస్ మేరకు కేంద్ర ప్రభుత్వం విశ్వనాథ్‌రెడ్డిని నియమించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ వర్గీయుడిగా నరహరి విశ్వనాథ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన విషయం పాఠకులకు విధితమే. నంద్యాల జిల్లా నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అనుచరుల్లో నరహరి విశ్వనాథ్‌రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ఆయన నంద్యాల ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జిగా ఉన్నారు. విశ్వనాథ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలకు ఆయన ముందుగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఆయన నియామకం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## రహదారి ప్రమాదాల

# నియంత్రణే లక్ష్యం

## – జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాల నియంత్రణస్త్ర లక్ష్యమని జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా అన్నారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాల ఆదేశాల మేరకు శనివారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎస్పీ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బైక్‌లు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా, ఓవర్‌స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకుండ, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

# డయాగ్నోస్టిక్ సెంటర్స్ పై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ డయాగ్నోస్టిక్ సెంటర్స్‌పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ డిమాండ్ చేశారు. శనివారం డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రజల రక్తమాంసాలను పీలుస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, జిల్లా సహాయ కార్యదర్శులు హుస్సేన్ బాషా, మైనుద్దీన్, జిల్లా నాయకులు మహేష్, శ్రీనివాసులు, అంజి తదితరులు పాల్గొన్నారు.